శ్రీ రామచంద్ర మిషన్®
ECHOES
ఇండియా
న్యూస్‌లెటర్

# ప్రియతమ కమలేష్ భాయ్ జన్మదిన ఉత్సవాలు

డి.జె.పార్కు, తిరుప్పూరు
27–26 సెప్టెంబర్



కమలేష్ భాయ్ 60 వ జన్మదినాన్ని డి.జె.పార్కు, తిరుప్పూరులో మూడు రోజుల భండారాగ నిర్వహించబడినది. మొదటిసారిగా వారి జన్మదినాన్ని భండారాగా జరుపబడినది.

రెండు నెలల క్రితమే ప్రకటించినప్పటికీ, నిర్వాహకులు ఆ కొద్ది సమయములోనే ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేశారు. సమయానికి అన్ని ఏర్పాట్లు అభ్యాసీ వాలంటీర్లు అలుపెరగకుండా చేయుటవలన, ఉత్సవాలు నిరాటంకముగా జరిగినవి.

కమలేష్ భాయ్ 27, 28 తేదిలలో మూడు సిట్టింగులను మరియు 29వ తేదిన ముగింపు సిట్టింగును నిర్వహించారు. ఉదయము 6:30 మరియు 10 గం॥కు, సాయంత్రము 5 గం॥కు. సత్సంగ్ నిర్వహించారు.

కమలేష్ భాయ్ 27 సాయంత్రము తన ఉపన్యాసంలో కానుకలు తీసుకోవడము తనకు ఇష్టం లేదని చెప్పారు. ఎవరైనా ఏదైనా ఇవ్వదలుచుకుంటే మిషన్‌కు విరాళముగా ఇవ్వమని వినమ్రంగా తెలిపారు. ప్రపంచమంతటా మొదలైన పూర్ణహృదయత్వ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యడానికి, నిర్వహణకు మరిన్ని నిధులు అవసరమౌతాయని తెలిపారు.

28వ తేదిన వారు చాలా ఉల్లాసంగా కనిపించారు, అభ్యాసీలు మాస్టరుగారి కాటేజి బయట గుమికూడకుండా ఆ ప్రదేశాన్ని ప్రశాంతంగా ఉంచిన తీరు తనకిచ్చిన ఉత్తమమైన జన్మదిన కానుక అని అన్నారు. సహజమార్గము ఒకరినుంచి ఇంకొకరికి ప్రకంపనలద్వారా ప్రసరిస్తూ ఏవిధంగా ఇప్పుడు మిషనులో కొత్తగా చేరిన వారి ద్వారా వ్యాప్తి చెందాలో ఆయన తెలిపారు. కొత్తగా చేరిన వారు రిలాక్సేషన్ ప్రక్రియను ఇతరులకు సులభంగా తెలియచేసే విధంగా మనం వారికి ఆ ప్రక్రియను తెలియచేయాలని అన్నారు. పూర్ణహృదయత్వ కార్యక్రమాలను నిర్వహించబోయే ముందు అభ్యాసీలు ఈ ప్రక్రియను సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలని వారు తెలిపారు. అభ్యాసీలందరి నుండి ఈ విషయంపై సలహాలను ఆహ్వానిస్తూ, వారి సలహాలను ఈ–మెయిల్ ద్వారా suggestions@srcm.org కి పంపమని కోరారు.

తిరుప్పూరులో మొదటిసారిగా ధ్యానమందిరములో చేసిన శీతలీకరణ ప్రక్రియ అభ్యాసీలకు పగటి వేడినుండి ఉపశమనం పొందటానికి తోడ్పడినది. ధ్యాన మందిరంలో సుమారు 16,500 మంది అభ్యాసీలు సత్సంగానికి హాజరుకాగా, భోజనశాలకు వచ్చిన వారు సుమారు 19,000 మంది.










ఈ సందర్భంగా, పబ్లికేషన్ డిపార్టుమెంట్ అనేక పుస్తకాలు మరియు విడియో–ఆడియోలు విడుదల చేసినది. ఆకర్షణీయమైన వ్యక్తీకరణశైలితో, అనేక విషయాలను స్పృశిస్తూ పలు మూలాలనుండి గ్రహించిన వ్యాసాలతో 'హార్ట్‌ఫుల్‌నెస్' పత్రిక అందరినీ ఎక్కువగా ఆకర్షించినది.

పూర్ణహృదయత్వ శిక్షణా కార్యక్రమాలు 27, 28తేదిలలో నిర్వహించారు. పూర్ణహృదయత్వ కార్యక్రమాలను వివరించి, సందేహాలను తీర్చడంతోపాటు ఆ కార్యక్రమానికి ఉపయోగపడే కొంత సరంజామాను కూడా అందరికీ ఇచ్చారు. 28వ తేది సాయంత్రం కమలేష్ భాయ్ పూర్ణహృదయత్వ కార్యక్రమ నిర్వాహకుల ప్రశ్నలకు జవాబులివ్వటానికి వచ్చారు. వారు చాల ఓపికతో చిన్నచిన్న ప్రశ్నలకు సైతం హాస్యోక్తులతో, అందరినీ ఉత్తేజపరిచే విధమైన సమాధానాలిచ్చారు.

ఈ భండారాకు కమలేష్ భాయ్ "పూర్ణహృదయత్వాన్ని" ప్రధాన భూమికగా చేసినందువలన ప్రతిచోట హృదయపూర్వకమైన వాతావరణం కనబడింది. వయోవృధ్ధులకు రవాణాసౌకర్యం మెరుగుపరచుటకు చర్యలు తీసుకొనబడినవి.

కంఫర్ట్ డార్మ్ లో 1200మంది అభ్యాసులకు వసతి కలిగించి అక్కడే వేడినీరు, ఆహారం అందిస్తూ, ఎయిర్ కండిషన్ సౌకర్యము కావలసిన వారికి ఎయిర్ కండిషన్ డార్మ్ వసతి కూడ ఏర్పాటు చేశారు. డార్మ్‌లో ఉన్న అభ్యాసీలకు ఉదయం టీతో పాటుగా, బిస్కట్లు, అరటిపళ్ళు, పండ్లరసాలు అందచేశారు.

తనకు తీరిక లేకుండా ఉన్నప్పటికీ, కమలేష్ భాయ్ అభ్యాసీలను కలవటానికి ప్రతిరోజూ సాయంత్రం బయటకు వచ్చేవారు. సాయంత్ర సమయాలు అక్కడ చల్లగానూ కొద్దిపాటి వర్షం, తుంపరతోనూ చాల ఆహ్లాదకరంగానూ ఉండేది. డి.జె. పార్కు తూర్పుభాగాన వర్షం వచ్చేముందు నెమళ్ళు చేసిన నృత్యాలు చాలా ఆకర్షణగా ఉండినవి.

ఈ భండారాలో 'సహజ్ కనెక్ట్' అనే మొబైల్ అప్లికేషన్ ఆవిష్కరణ అక్కడ ఉన్న అందరి దృష్టినీ ఆకట్టుకొన్నది. ఈఅప్లికేషన్ అభ్యాసీలు ప్రపంచములోని ఏ ప్రిసెప్టరు నుండైనా వారు ఎక్కడ ఉన్నారన్న దానితో నిమిత్తం లేకుండా సిట్టింగ్ తీసుకోవడానికి తోడ్పడుతుంది.

అభ్యాసులకు అక్కడ నీటి సరఫరా, మంచినీటి లభ్యత మరియు మురుగునీరు, వ్యర్థపధార్ధముల నిర్వహణ చక్కటి నియంత్రణతో నిర్వహించబడినది. వీటిని భవిష్యత్తులో మెరుగుపరచుకోవటానికి కమలేష్ భాయ్ కొన్ని సూచనలను కూడా ఇచ్చారు.

29వ తేది తన ముగింపు ఉపన్యాసములో కమలేష్ భాయ్ అభ్యాసీలనందరినీ తమ స్థితిని కొనసాగించుకొనమనీ, తదుపరి భండారా లాలాజీ మహారాజ్ జన్మదిన ఉత్సవాలకొరకై ఎదురు చూడమని తెలిపారు. ఇక్కడ పాల్గొన్న అభ్యాసులలో పలువురు ఈ భండారా అనుభవాన్ని తీవ్రమైనదిగా తెలిపారు.



## భారతదేశపు ఇతర ప్రాంతాలలో జరిగిన ఉత్సవాల ఫోటో టూర్












## నూతన ప్రచురణల విడుదల






### పుస్తకాలు

శ్రీ రామ చంద్రుని సంపూర్ణ రచనలు ( తమిళము ) – సంపుటి 3
శ్రీ రామ చంద్రుని సంపూర్ణ రచనలు ( మళయాళం ) – సంపుటి 4
వే ఆఫ్ లవ్ ( ఇంగ్లీష్ )

### ఇంగ్లీష్ డి.వి.డి లు

లవ్ ఈజ్ ది ఎసెన్స్
ది ఎసెన్స్ ఆఫ్ సహజ్‌మార్గ్





శ్రీ రామచంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





అహ్మదాబాద్

# మాస్టర్ పర్యటన నివేదిక

## ఆగష్టు 2015

## అహ్మదాబాద్ , గుజరాత్

కమలేష్ భాయ్ ఆగస్ట్ 13న హైదరాబాద్ నుండి అహ్మదాబాద్ చేరారు. ఆగస్ట్ 14న పూజ్య లాలాజీ మహారాజ్ మహాసమాధి చెందిన రోజు అయినందున అడలాజ్ యోగాశ్రం నందు జరుగు సత్సంగానికి ఆ ప్రాంత అభ్యాసీలందరిని ఆహ్వానించారు. అది ఆశ్రమంలో 1100 మంది అభ్యాసీలతో ఒక చిన్న బండార లాగ ఉంది. రోజుకు రెండు సార్లు, మూడు రోజులపాటు కమలేష్ భాయ్ సత్సంగ్ నిర్వహించారు

ఆగస్ట్ 15న కమలేష్ భాయ్ సత్సంగ్ అనంతరం అభ్యాసీలందరినీ ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన కార్యనిర్వాహకుల పనిని వివరించారు. తన స్వసాధనతో తనలో వెలుగు నింపుకొనుట ద్వారా మరీ ముఖ్యముగా తనంతటతానుగా మిషన్ పనిని స్వీకరించుట ద్వారా ఎవరైనా వారి గురువును ఎలా నిర్బంధించవచ్చో వివరించారు. పిదప ఆయన పూర్ణహృదయత్వం గురించి చాల కూలంకషంగా బాపూజీ మహారాజ్ గారి ఉదాహరణలతోను మరియు డిసెంబర్ 10, 2004నాటి విష్పర్స్ మెసేజ్ ను ఉదహరిస్తూ విపులీకరించారు.

సాయంకాలం జరిగిన అనధికారిక ప్రశ్నోత్తరాల కార్యక్రమంలోని కొన్ని ముఖ్యాంశాలు

*మనకు ఏదైతే ప్రసాదించబడినదో దానిని పంచాలి. మనము ఎవరినైనా కలిసినప్పుడు, షేక్ హ్యాండ్ ఇచ్చినప్పుడు ఆ వ్యక్తి మనలోనున్న స్థితి యొక్క ప్రభావాన్ని అనుభూతి చెందాలి. ఆ స్థితి మన నుండి బయటకు ఉబికి రావాలి, మనము ఆధ్యాత్మిక స్థితుల యొక్క మరు భూమి కారాదు, అవి మననుండి ప్రత్యక్ష, పరోక్ష స్పర్శల ద్వారా వ్యాపించాలి.

* పిల్లల విషయంలో మహోన్నతులైన మాస్టర్ గారు మనకి అప్పగించిన మన పిల్లలకు మనము ధర్మకర్తలము అన్నట్లు ఉండాలని తల్లులందరికీ సలహా ఇచ్చారు. వారికి సదుపాయం అనే నెపంతో మనం ఎప్పుడూ వారి జీవితాలను శాసించకూడదు . తన పిల్లల యొక్క సంరక్షణయే స్త్రీ యొక్క ప్రధానమైన మరియు ప్రాథమిక విధి అని, తరువాతే మిగిలినవన్నీ అని చెప్పారు.

అక్కడ ఉన్నవారందరికీ అది ఒక ఆనందకరమైన జ్ఞానదాయక కార్యక్రమం.

### ప్రిసెప్టర్ల శిక్షణా కార్యక్రమం

ఆగష్టు 19నుండి 23 వరకు జరిగిన శిక్షణ కార్యక్రమం మొదట 18 మందితో ప్రారంభం అయింది. మెల్లిగా చాల మంది దేశ మంతటి నుండి ఆశ్రమంలోని సమావేశానికి రావటంతో ఆ సంఖ్య చివరికి 52 మందికి చేరింది. శిక్షణా కార్యక్రమానికి ముందు రోజున సాయంత్ర సత్సంగ్ అనతరం వారికి మాస్టర్ తో ఒక చిన్న సమావేశం జరిగింది. మాస్టర్ గారు వారందరికీ సిఫారసు చేయబడిన పుస్తకాలన్నింటినీ వారిలోని అంతర్గత స్థితి అనుభవంలోకి వచ్చేవరకు చదవమని సలహానిచ్చారు

కమలేష్ భాయ్ యోగాశ్రమంలోని శిక్షణా డార్మిటరీలో గంభీరోపన్యాసం చేశారు. అందులో ఆయన తన కుటుంబానికి తను అత్యంత అవసరం అయిన పరిస్థితిలో కూడా తనకు తన గురువు యొక్క పని ఎంత ప్రధానమో వివరించిన వివేకానంద ఉపన్యాసమును సంగ్రహముగా చదివారు. మనకు ఇప్పుడు అవసరమైన ప్రాధాన్య క్రమాన్ని తెలియచేస్తూ, మిక్కిలి ప్రేమ, శ్రద్ధ, ఎటువంటి ఒత్తిడి కలుగచేయని ఉపన్యాసన్ని ఆయన ఇచ్చారు.

22వ తేదీ ఉదయం సుమారు 10.30ని లకు ఆఖరి సిట్టింగ్ ఇచ్చి కమలేష్ భాయ్ ముంబయికి బయలుదేరారు.



Preceptor Training, Ahmedabad

శ్రీ రామచంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్



అహ్మదాబాద్



పన్వేల్

## పన్వేల్, ముంబయి

బెలారస్ టూర్ వెళ్ళటానికి ముందు కమలేష్ భాయ్ పన్వేల్ ఆశ్రమానికి వచ్చారు. ఆశ్రమంలో రెండు రోజుల పాటు ఆయన సమక్షంలో శాంతిపూర్వక ప్రయోజనాన్ని పొందటానికి వేలాదిమంది అభ్యాసీలు వచ్చారు.

ఆ సాయంత్రం కమలేష్ భాయ్ అభ్యాసీలందరితో కలసి సాధారణ భోజనశాలలో భోజనం చేశారు. భోజనానంతరం ఆయన అభ్యాసీలతో అనధికారిక సంభాషణలో పాల్గొని వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

23వ తేదిన ఆదివారం సత్సంగం నిర్వహించిన తరువాత అభ్యాసీలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధ్యానస్థితిని రోజంతా నిలుపుకోవలసిన ఆవశ్యకత గురించి చెప్పారు. ఆయన అక్కడ ఉన్నవారందరికీ బాబూజీ గారిచే 1945లో ప్రారంభించబడిన సహజమార్గ ఆధ్యాత్మిక ఉద్యమాన్ని పెంపొందించాలనీ, ప్రపంచవ్యాప్తం చేయాలని గుర్తు చేశారు. సంఖ్య అనేది విషయం కాదు, ఇతరుల హృదయంలో మనం కలిగించే ప్రభావమే ముఖ్యమైనది.

గురుదేవుల సందేశాన్ని వ్యాపింపచేయటంలో వారు పొందిన కష్టాలను స్వామి వివేకానంద యొక్క సాహిత్యాన్ని ఉదాహరిస్తూ శిష్యులుగా ఉద్యమాన్ని వ్యాపింపచేయటంలో మనకు అటువంటి అననుకూలతలు లేవు అని గుర్తు చేశారు. మాస్టర్ గారు ఆ రోజంతా పలువురు అభ్యాసీ సమూహాలతో చర్చించారు. అందులో సహజమార్గ ప్రయాణంలో వారి సహకారం కొనసాగించటానికి పన్వేలు నుండి వచ్చిన స్వచ్ఛంద సేవకులు, ముంబయి చుట్టుప్రక్కల గల చిన్న కేంద్రాలనుండి వచ్చిన అభ్యాసీలు, యువకులు, వయోవృద్ధులు మొదలైన వర్గాల వారు ఉన్నారు.

సాయంత్రం సత్సంగ్ తరువాత ఆయన పిల్లల గురించి మాట్లాడారు. పిల్లలు వారి సూక్ష్మ శరీరాలకు భంగం కలుగకుండా తల్లిదండ్రులు ఎలా ధృడపరచాలో చెప్పారు. బాలల శైలికి అనుగుణమైన రీతిలో ఉండునట్లు తమ జీవన విధానాలను క్రమబద్ధీకరించుకోవలసినదిగా తల్లిదండ్రులకు ఆయన సలహా ఇచ్చారు.

ఆయన తన సంభాషణలో శీలనిర్మాణం మరియు క్రమశిక్షణ ఆవశ్యకతల గురించి నొక్కి చెప్పారు. అభ్యాసీలు తమ బాహ్య ప్రవర్తనలో కూడా ఈ విలువలను తప్పనిసరిగా ప్రతిబింబించాలని చెప్పారు. మన జీవితాలలో ధ్యానం ఇంకొక తంతు కారాదని ఆయన హెచ్చరించారు.

ఒక సుధీర్ఘమయిన ఆదివారం కమలేష్ భాయ్ ఫ్రాంక్‌ఫర్ట్ ద్వారా మిన్స్క్ వెళ్ళటానికి ముంబయిలో విమానం ఎక్కటంతో ముగిసింది.

## బెలారస్ మరియు ఫ్రాన్స్ పర్యటన

కమలేష్ భాయ్ ఆగస్ట్ 23 నుండి 30 వరకు బెలారస్ లోని మిన్స్క్ సందర్శించారు. అక్కడనుండి ఆయన తన ప్రయాణాన్ని ఫ్రాన్స్ లోని నైస్ మరియు మౌంట్ పిల్లర్ లకు కొనసాగించారు. పూర్తి వివరాలతో కూడిన నివేదిక మిషన్ వెబ్ సైట్ లో లభ్యం. ఆయన ప్రసంగాలలోని కొన్ని అంశాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

* ఆయన బాబూజీ గారు చెప్పిన విషయాలను ఇలా చెప్పారు, " దయచేసి క్రమం తప్పకుండా ధ్యానించండి. సామూహిక చైతన్యం ద్వారా ఏర్పడే ప్రత్యేక వాతావరణం (అగ్రిగోర్) తీసుకురావటంలో నాకు మీరు ఈ విధంగానే సహాయ పడగలరు. ఈ సామూహిక చైతన్యము ఒక కీలకమైన స్థాయికి, పరాకాష్టకు చేరుకొన్నప్పుడు ఆ క్షణమే జన్యుపరివర్తన ప్రారంభ దశకు చేరుకుంటుంది.

* మాస్టర్ గారి సందేశాన్ని ప్రపంచానికి అందించటానికి ఉత్తమమైన మరియు ఒకే ఒక మార్గం ముందుగా ఆయన సందేశాన్ని మన హృదయం లోనికి స్వీకరించి, ఆ తరువాత దాన్ని ఇతరులకు పంచాలి.



బెలారస్


బెలారస్


ఇండోర్

* అంగీకారం ఆధ్యాత్మికత్వానికి మొదటిమెట్టు. ఈ అంగీకారాన్ని అలవర్చుకోవడానికి కుటుంబ జీవనమే శిక్షణా రంగము.

* ఆధ్యాత్మికత్వానికి కావలసిన అతి ప్రధానమైన, ఆవశ్యకమైన గుణం విధేయతను కలిగి ఉండటమని ఆయన చెప్పారు. ఈ గుణాన్ని కలిగినవారు అత్యున్నతమైన స్థితిని చాలా సులభంగా సాధించగలరు. విధేయత అంటే తమని తాము అల్పులమనే భావనను కలిగియుండడమని చెప్పారు.

## సెప్టెంబర్ 2015

## పన్వేల్ ఆశ్రమం,ముంబయి

సెప్టెంబర్ 11వతేదీన, ఉదయం 9.30 గంటలకు కమలేష్ భాయి పన్వేల్ ఆశ్రమానికి చేరుకున్నారు. ఉదయపు అల్పాహారం తర్వాత రాయ్‌ఘడ్ లోని రాసయాని క్యాంపస్ లో పిళ్ళై కాలేజికి వెళ్ళారు. సాయంత్రం పన్వేల్ ఆశ్రమంలో కమలేష్ భాయి సత్సంగ్ నిర్వహించారు. సత్సంగ్ తర్వాత తమలోని భయాలను కాగితం పై వ్రాసి తమకు అందించమని కోరారు.

12వ తేదీ ఉదయం వారు సత్సంగ్ నిర్వహించి, ప్రతీఒక్కరికి తమ సృష్టికర్త యందు ధృఢమైన విశ్వాసం ఉండాలని క్లుప్తంగా ఉపన్యసించారు.తమ తదుపరి యాత్ర అయిన ఇండోరుకు వెళ్ళడానికి ఉదయం 11.30గంటలకు పన్వేల్ ఆశ్రమం నుండి విమానాశ్రమానికి బయల్దేరారు.

## ఇండోర్, మధ్యప్రదేశ్

ఇండోర్ విమానాశ్రమంలో కొంతమంది అభ్యాసుల సమూహం కమలేష్ భాయిని హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఆతిథేయి ఇంట్లో భోజనం చేసి, కొంతసేపు విశ్రమించాక, ఆయన పాత ఆశ్రమానికి వెళ్ళి వెయ్యిమంది కంటే ఎక్కువ సంఖ్యలో హాజరైన అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు. ఆశ్రమానికి వెళ్ళేదారిలో ఆయన నిర్దేశించబడిన నిర్మలీకరణ విధానాన్ని మరియు దానికై ఇచ్చే సూచనలను వివరించారు. సత్సంగ్ ఆరంభించుటకు ముందు ఈ సూచనలను హిందీలో ఇవ్వవలసిందిగా ఒక సోదరుని కోరారు. 5 నుండి 7 నిమిషాల వరకు నిర్మలీకరణ సూచనలను ఇచ్చిన తర్వాత కమలేష్ భాయి సుమారు 40 నిమిషాలు పాటు సత్సంగ్ నిర్వహించారు.

సత్సంగ్ తర్వాత క్లుప్తంగా ఇవ్వబడిన ఉపన్యాసంలో ఆయన పూర్ణహృదయత్వాన్ని పరిచయం చేసారు.సహజమార్గాన్ని విస్తరింపచేయుటకు చాలామంది ప్రిసెప్టర్ల అవసరముందని, శ్రీరామచంద్రుని సంపూర్ణ రచనలు సంపుటులన్నింటిని చదివి ఉండి, మిషనుకు సేవ చేయుటకు సిద్ధంగా ఉన్నవారు ప్రిసెప్టరుగా పని చేయుటకు తమ సమ్మతిని తెలుపవచ్చునని తెలియజేసారు.

13 వ తేదీన బర్దారిలోని కొత్త ఆశ్రమ స్థలంలో ఉదయం 7.30 గంటలకు కమలేష్ భాయి సత్సంగ్ నిర్వహించారు, తర్వాత ధ్యానమందిర నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు. పిల్లలచే సంకుస్థాపన చేయించి, ఒక సాక్షిలా ఈ తంతును వీక్షించారు.

ముందురోజు అక్కడ భారీగా వర్షం కురువడంతో దగ్గరగా ఉన్న కాలేజీలో వసతి మరియు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. గట్టినేల ఉన్నచోట తాత్కాలిక ధ్యానమందిరాన్ని ఏర్పాటు చేసారు.

ఉదయం 10.30 గంటలకు హఠాత్తుగా కమలేష్ భాయి ప్రిసెప్టర్ల సమావేశం జరగాలని నిర్ణయించడంతో, కాలేజీలోని ఆడిటోరియంలో వెంటనే ఏర్పాటు చేసారు, సుమారు 60 మంది ప్రిసెప్టర్లు హాజరయ్యారు. ప్రిసెప్టర్లు ముఖ్యంగా కొత్త అభ్యాసులతో స్నేహపూర్వకంగా, కలుపుగోలుగా ఉండాలని వారికి చెప్పడమే ఈ సమావేశపు ముఖ్య ఉద్దేశము.

ఆయన ఆదివారం మరియు బుధవారం సత్సంగాలను వికేంద్రీకరణ


ఇండోర్

చేయడం వలన సత్సంగాలకు హాజరయ్యేవారి సంఖ్య పెరిగిందనే విషయాన్ని తెలియజేసారు.ఇలా అందరు తమతమ కేంద్రాలలో ప్రయత్నించమని అందరిని ప్రోత్సహించారు.

* నిమ్నమైన ఆలోచనతో ఒక ప్రిసెప్టర్ తనలోని సామర్థ్యానికి పరిమితి విధించుకోకూడదని ఆయన వివరించారు. ప్రిసెప్టర్ ఒక అభ్యాసి పై, ఒక నగరంపై, ఒక రాష్ట్రంపై, ఒక దేశంపై, ఒక ఖండంపై లేదా మొత్తం ఈ భూమిపై పని చేయగలడని చెప్పారు.

* మరణం తర్వాత 13 రోజులపాటు జరుపబడే కర్మకాండలను, మాస్టర్ అనుమతితో సహజమార్గంలో ముక్తి కోసం దాటే 13 బిందువులతో వారు పోల్చారు. అందువలన మన దగ్గరివారు లేదా ఎవరైన అభ్యాసి మరణించిన వెంటనే మాస్టరుగారికి ఇ–మెయిల్ ద్వారా తెలియజేస్తే, ఆయన ఆ పని చేస్తారు. అక్కడికి ఎవరైన ప్రిసెప్టర్ వెళ్ళడం జరిగితే సత్సంగాన్ని నిర్వహించొచ్చు, అభ్యాసీలు మరియు అభ్యాసీలు కాని వారు అంతా కలిసి సత్సంగ్‌లో కూర్చోవాలి.

* ఆయన ఇండోరు కేంద్రాన్ని తమ సందర్శనతో ఆశ్చర్యపరచినట్లుగా, కొన్నిసార్లు ప్రిసెప్టర్ అభ్యాసికి ఫోన్ చేసి సిట్టింగ్ ఇస్తానని చెప్పి ఆశ్చర్య పరచవచ్చు.

ఆ రోజు ఎండగా ఉన్నందున ఉదయం 11 గంటల సత్సంగానికి ఎవ్వరూ ఎండలో కూర్చోవద్దని, వేడిని తట్టుకోవడానికి వరండా లేదా కాలేజీలోని గదులను వినియోగించుకొమ్మని ఆయన ప్రత్యేకంగా సూచించారు.ఈ చిన్న సంఘటన మన ప్రియతమ మాస్టరుగారు మన పట్ల శ్రద్ధచూపే స్వభావాన్ని తెలియజేస్తున్నది.

సాయంత్రం సుమారు 3.30 గంటలకు బలమైన గాలులతో కూడిన వర్షం కుండపోతగా కురిసింది, తాత్కాలిక ధ్యానమందిరం మరియు టెంట్లన్నీ కూలిపోయాయి. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, ఇతర గ్రామాల నుండి వచ్చిన అభ్యాసులందరిని ఆ ప్రాంగణాన్ని వదిలి వెళ్ళిపొమ్మని చెప్పారు, ఎందుకంటే ఇలాంటి విపరీత పరిస్థితులకు తగిన ఏర్పాట్లు అక్కడ చేయబడలేదు. ఆ సాయంత్రపు సత్సంగాన్ని రద్దు చేసి, ఎక్కడున్నవారిని అక్కడే రాత్రి పది గంటలకంటే ముందు ధ్యానానికి కూర్చోమన్నారు.

అనుకోకుండా ఆ కాలేజీ యజమానులు (ఇద్దరు భాగస్వాములు) కమలేష్ భాయిని కలవడానికి వచ్చారు, వారు ఆసక్తి చూపడంతో, ఆయన వారికి ఒక సిట్టింగ్ అనుభూతిని ఇచ్చారు. సాయంత్రం సుమారు 5.30 గంటలకు ఆయన రిలాక్సేషన్ ప్రక్రియ ప్రారంభించి అందరినీ ధ్యానంలోకి తీసుకెళ్ళారు. ధ్యానం కొనసాగుతుండగా సోదరుల్లో ఒకరు దగ్గుతుంటే, ఆయనే స్వయంగా లేచి, ఫ్యాన్ ఆఫ్ చేసి అతనికి మంచి నీళ్ళు అందించారు. ఇతరులకు భంగం కలుగనీయకుండానే సిట్టింగ్ కొనసాగించారు.

14 వతేదీన ఉదయం 7.30 గంటలకు పాత ఆశ్రమంలో సుమారు 800 మంది అభ్యాసులకు ఆయన సత్సంగ్ నిర్వహించారు. ఆశ్రమంలో ఫలహారము చేసిన తర్వాత హఠాత్తుగా కొత్త అశ్రమస్థలాన్ని సందర్శించాలని నిర్ణయించారు. ప్రయాణం


ప్రిఫెక్ట్ శిక్షణా కార్యక్రమం, తిరుప్పూర్

చేస్తుండగా యూ–కనెక్ట్ కార్యక్రమము నిర్వహించబడుతున్న విద్యాసంస్థ గల యూనివర్సిటీ ప్రాంగణము చుట్టూ కారులోతిరిగారు.

విమానాశ్రమానికి వెళ్ళేముందు, పాత ఆశ్రమానికి వెళ్ళి వాలంటీర్లనుద్దేశించి మాట్లాడుతూ,వాలంటీర్ పని నిస్వార్థంగా చేయాలని ప్రత్యేకించి తెలిపారు. ఎవరికైనా (మాస్టర్ సహితం) తను చేసే పని గురించి ఇతరులకు తెలుపాలనే కనీస ఆలోచన వచ్చినా, అది మన సేవ యొక్క ఉద్దేశ్యాన్ని నాశనం చేస్తుంది. పని అనామకత్వము, విధేయత మరియు గౌరవాలతో చేయబడాలి. సేవ చేస్తున్నామనే భావన లేకుండా సేవ చేస్తూ, తమ వాలంటరీ పనికి గుర్తింపును ఆశించే అవసరాన్ని అధిగమించాలని ఆయన అందరినీ కోరారు. అలా కాకుంటే ఫలితంగా గర్వము, అహంకారము పెరుగుతాయి.

తమ యాత్రలో భాగంగా హైదరాబాదుకు వెళ్ళడానికై ఉదయం 11 గంటలకు ఇండోర్ విమానాశ్రయానికి చేరుకున్నారు.

### తిరుప్పూర్

కమలేష్ భాయి సెప్టెంబర్ 20 వ తేదీన తిరుప్పూరుకు చేరుకున్నారు. వారి రాకను ఉత్సాహపూరిత హృదయాలతో, అతి ప్రశాంత రీతిలో స్వాగతించారు. 138మంది క్రొత్త ప్రిసెప్టర్ సభ్యుల శిక్షణా కార్యక్రమం చెట్టిపాళ్యం ఆశ్రమములో సెప్టెంబర్ 19 నుండి జరుగుతున్నది. ఆయన వారికి సిట్టింగ్ ఇచ్చి అందరితో మాట్లాడారు.

బండారాకు ముందు తమిళనాడు, కేరళ ప్రిసెప్టర్లకు మూడు రోజుల సెమినారును 24 వతేది ఉదయం కమలేష్ భాయి సత్సంగం నిర్వహించి, ఉపన్యసించారు. ఇటీవల రూపొందించబడిన సెమినార్


తిరుప్పూర్



ఈరోడ్ ఆశ్రమం ప్రారంభోత్సవం



ఉచిత వైద్య కేంద్రము, తిరుప్పూర్

పద్ధతి అంతరంగం లోపలికి వెళ్ళి మాస్టర్ ఇచ్చినదానిని గుర్తించుటకు ఋజువుగా నిలుస్తుంది.



మాస్టర్‌గారు తిరుప్పూర్‌లో ఉంటే సాధారణంగా ఆయన ప్రణాళిక తెల్లవారుజామునుండి అర్ధరాత్రి వరకు చాలా క్రమబద్ధంగా, వ్యవధి లేకుండా ఉంటుంది. సెప్టెంబర్ 25వ తారీఖున ఈరోడ్ ఆశ్రమంలో క్రొత్తగా నిర్మించిన ధ్యానమందిర ప్రారంభోత్సవం చేసారు. ఆయన ఉదయం 10.15 గంటలకు ఆశ్రమమునకు వచ్చి, ముదట ధ్యాన మందిరం వైపుకు వెళ్ళే దారికి కుడి వైపున ఒక రావి మొక్కను నాటారు. ధ్యానమందిరములోనికి అడుగుపెడుతూ, "ఇది ఒక అద్భుతమైన ధ్యానమందిరం" అని అన్నారు. సత్సంగ్ నిర్వహించిన తరువాత ఆయన ఇచ్చిన స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసమును సెంటర్-ఇన్-చార్జ్ తమిళ భాషలోనికి అనువదించి వినిపించారు. "ప్రాణాహుతి గాలి వంటిది, అది అంతటా వ్యాపించి ఉంటుంది, మాస్టర్‌గారి సహాయంతో దానిని మనం అనుభూతి చెందగలము." అని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈరోడ్ సెంటర్‌కు మరింత మంది ప్రిఫెక్ట్‌ల అవసరం ఉందనీ, ఈ పనిని స్వీకరించడానికి అభ్యాసులు తమని తాము సిద్ధంచేసుకొనవలెననీ సూచించారు.

బెంగుళూర్-చెన్నై జాతీయ రహదారి పై ఉన్న ఈరోడ్ బస్ స్టాండ్‌నకు 12 కిలో మీటర్ల దూరంలో అత్తాయంపాల్యంలో ఈ ఆశ్రమం ఉంది. ఆశ్రమం ఇరు వైపుల, ముందు వైపు ప్రాంగణంలో చక్కటి దారులు కలిగి 10,400 చదరపు అడుగుల వైశాల్యముగల ఈ ధ్యాన మందిర నిర్మాణములో నిపుణులు మాత్రమే చేయవలసిన పనిని మినహాయించి , మిగిలిన పని అంతా అభ్యాసులచే చేయబడింది. ఆశ్రమ పరిసరాలలో చాలా శ్రేయస్కరమైన వాతావరణం నెలకొని ఉంది. కలసి పనిచేయడంవలన అభ్యాసులలో సోదర భావం అభివృద్ధి చెందింది.

ఉదయం సత్సంగమును నిర్వహించడానికి ముందుగా తిరుప్పూర్ ,డి.జె.పార్క్ లో క్రొత్తగా నిర్మించిన ఉచిత వైద్య కేంద్రమును మాస్టర్‌గారు ప్రారంభించారు. ఈ వైద్య కేంద్రము ప్రజలందరికీ సేవలందించడానికి ఉద్దేశింపబడినది. తిరుప్పూర్ పోలీస్ కమీషనర్ కమలేష్ భాయ్‌ను సందర్శించి, తన కార్యాలయములో పూర్ణహృదయత్వ కార్యక్రమమును నిర్వహించవలసినదిగా ఆహ్వానించారు. బండారా ముగిసిన తరువార సెప్టెంబర్ 30 వ తారీఖున కమీషనర్ కార్యాలయమును సందర్శించి, 650 మంది పోలీస్ అధికారులకు పూర్ణహృదయత్వ కార్యక్రమమును నిర్వహించారు. ఇదే కార్యక్రమము తరువాతి 2 రోజులు వరుసగా నిర్వహించబడినది.

### హైదరాబాద్

బండారా ముగిసిన తరువాత, మాస్టర్‌గారు కన్హాశాంతివనంలో కొంత కాలం గడిపారు. హిమాలయ పర్యటనకు తనను తాను సిద్ధంచేసుకొనడానికి, విశ్రాంతి తీసుకొనడానికి ఈ సమయాన్ని ఆయన ఉపయోగించారు. "సహజ్ కనెక్ట్" అనే మొబైల్ అప్లికేషన్ ను ఉపయోగిస్తూ, చాలామంది అభ్యాసులకు సిట్టింగ్స్ ఇస్తూ ,



కన్హా

శ్రీ రామచంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

heartfulness
purity weaves destiny



"సహజ మార్గ తత్వము" పుస్తకాన్ని చదువుతూ గడిపారు. అనధికారంగా జరిగిన సంభాషణల నుండి కొన్ని ఆణిముత్యాలు :

- గురువు పట్ల ప్రేమ గురించి మాట్లాడుతూ గురువుకు అగౌరవాన్ని కలిగించే ఏ పనిని మనం చేయకూడదన్నారు. జీవితంలో మన ప్రవర్తన, మన మాటలు మాస్టర్ గారి బోధన సారాన్ని ప్రతిబింబించేలా ఉండాలి.
- బాబూజీ మహరాజ్ గురించి మాట్లాడుతూ, "దైవసారాన్ని మన అస్తిత్వములోనికి తీసుకురావడమే పూర్ణహృదయత్వం" అని చెప్పారు.
- మీరు కోరికలను వదులుకోనక్కరలేదు. మీరు చేయవలిసింది కోరిక యొక్క స్వభావాన్ని మరియు దాని నిష్ఫలత్వాన్ని అవగాహన చేసుకోవడమే. కోరికను తీర్చుకోవడమూ లేదా వదులుకోవడామూ – రెండూ వ్యర్థమే. కోరిక యొక్క స్వభావాన్ని అర్థం చేసుకున్న వ్యక్తి సరియైన పద్ధతిలో జీవించడం నేర్చుకున్నవాడు.

అక్టోబర్ 8 వ తేదీన, ఉదయం 10.30 గంటలకు కమలేష్ భాయి ఢిల్లీ చేరుకుని వెంటనే రోడ్డుమార్గంలో సత్కోల్‌కు బయల్దేరారు.

## పూర్ణహృదయత్వ కార్యక్రమం –రాయిఘడ్,మహారాష్ట్ర

సెప్టెంబర్ 12వ తేదీన రాయసానిలో,పిళ్ళై HOCL విద్యాప్రాంగణపు నుతన పరిపాలనా విభాగాన్ని కమలేష్ భాయి ప్రారంభించగా, ధ్యానం పై జాతీయ సదస్సు మొదలయ్యింది.(మహాత్మ విద్యా సంస్థ చైర్మన్ మరియు అఇఇ) డా.వాసుదేవన్ పిళ్ళై ప్రతీఒక్కరిని ఆహ్వానించారు, ఇంజనీరింగ్ విద్యార్థులు తమ యుక్త వయస్సును అర్థవంతంగా, తెలివిగా వినియోగించుకుంటే వారు ఫలవంతమైన, విజయవంతమైన జీవితాన్ని పొందగలుగుతారని వారికి తెలియజేసారు.

కమలేష్ భాయి తమ ఉపన్యాసంలో విద్యార్థులకు ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలను నొక్కి చెప్పారు, అవి: IQ లెవెల్ పెరగడం, విద్యావిషయక ఒత్తిడి తగ్గడం, చక్కని ఏకాగ్రతతో విద్యాసాధనలో వృద్ధిని పొందడం మొదలగునవి. తర్వాత రిలాక్సేషన్ మరియు మెడిటేషన్ సెషన్ జరిగింది.

ఈ సెషన్ కు మూడవ మరియు చివరి సంవత్సరపు విద్యార్థులు సుమారు 1200 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల అభిప్రాయ సేకరణతో ముగిసింది.

ఈ సదస్సు తర్వాత సెప్టెంబర్ 14 నుండి 16 వరకు మూడు రోజుల వర్క్ షాప్ జరిగింది. దీనిలో పూర్ణహృదయత్వ విశ్రాంత ప్రక్రియ ధ్యానములో విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడింది. మొత్తం 120 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిచేసి HOCL క్యాంపస్ లో ప్రతివారం జరిగే సత్సంగ్‌లో పాల్గొనడానికి తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ఈ సందర్భంగా 'హార్ట్‌ఫుల్‌నెస్ స్టూడెంట్ వెల్‌నెస్ క్లబ్'ను ఏర్పాటు చేసి, బోధకులతో కలిసి 15మంది సభ్యులు గల విద్యార్థి కమిటీ ఏర్పడింది. దీనిని మహాత్మ విద్యా సంస్థ విభాగం క్రింద ఆరంభించి, ధ్యానం, ఆధ్యాత్మికత, శారీరక వ్యాయాయము మరియు మనోల్లాసములకు సంబంధించిన పలు కార్యక్రమాలను ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు సక్రమంగా నిర్వహించాలని మరియు విద్యార్థుల టైంటెబుల్‌లో సమయం కేటాయించాలని నిర్ణయించారు.




రాయిఘడ్



## తమిళనాడు గవర్నర్ మణపక్కం ఆశ్రమ సందర్శన

గౌరవనీయులు, తమిళనాడు గవర్నర్ అయిన డా. ఐ రోశయ్య గారు అక్టోబర్ 11న, ధ్యాన అనుభూతికై తనే వ్యక్తిగతంగా బాబూజీ మెమోరియల్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమ నిర్మల వాతావరంలో అభ్యాసీలు వారిని సాదరంగా అహ్వానించి సెషన్ కొరకు ఆడిటోరియంకి తీసుకెళ్ళారు.
ధ్యానం అంటే ఏమిటి, దాని ప్రయోజనాలు, హృదయంపై ధ్యానం ఎలా చెయ్యాలి అన్న విషయాలను వారికి క్లుప్తంగా వివరించి వారికి మొదటి సిట్టింగ్ ఇచ్చారు. సెషన్ ముగింపు సమయంలో, "ఇది చాలా అద్భుతమైన అనుభూతి అని, నేను ఆనందాన్ని అనుభూతి చెందానని ఇలాంటి అనుభూతిని తన జీవితంలో ఇంతవరకు ఎరుగనని" చెప్పారు. ప్రిసెప్టర్స్ రాజ్‌భవన్‌కి వచ్చి తదుపరి సెషన్స్ జరుపుతామని చెప్పగా, దానికి వారు వారించారు. తనకు ధ్యానం చెయ్యాలనిపించినప్పుడు తాను ఆశ్రమానికి రావడమే సరియైన పద్ధతి అని చెప్పారు. కొన్ని పుస్తకాలను వారికి బహుకరించడం జరిగింది.

వారితో వచ్చిన అధికారులలో దాదాపు 15 మంది ప్రారంభ సిట్టింగ్ తీసుకొని ఆధ్యాత్మిక సాధన ప్రారంభించారు.

## మణపక్కం ఆశ్రమంలో యువత కార్యక్రమాలు

గత నెల రోజులుగా సెంటర్‌లోని కార్యక్రమాలలో చెన్నైకి చెందిన యువ అభ్యాసీలు హెచ్చు సంఖ్యలో పాల్గొంటున్నారు. యువ అభ్యాసీలకు దిశా నిర్దేశం చెయ్యడానికి, వారు ఏ ఏ కార్యక్రమాలలో పాల్గొనగలరో తెలియచెయ్యడానికి ఏర్పాటు చేసిన అనేక సమావేశాలలో యువ అభ్యాసీలు పాల్గొన్నారు.
ఆసక్తి కలిగించేలా మాట్లాడే ఉపన్యాసకులతో ప్రతి వారంతం ఆర్గనైజర్స్ సెషన్స్ ఏర్పాటు చేసేవారు, గురు పరంపర నుండి ప్రేరణ పొందేలా వారిని ఉత్సాహ పరిచేవారు, హృదయ మార్గాన్ని తమలో అంతర్లీనం చేసుకునేలా తమ శక్తిని, దృష్టిని మరల్చమని చెప్పారు.

చెన్నై మెట్రో మరియు పరిసర ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి వాలంటీర్లను మరియు టీం లీడర్స్‌ని ఎన్నుకున్నారు. వీరు ఆశ్రమంలో కార్యక్రమాలు నిర్వహించడం, వివిధ విషయాల సేకరణ మరియు వాటి సంకలనం, సోషియల్ మిడియాలో పాల్గొనడం, పూర్ణహృదయత్వ శిక్షణలు, కంప్యూటర్ ప్రాజెక్ట్స్ లాంటి పనులలో పాల్గొంటారు. భవిష్య అవసరాలకి అనుగుణంగా ఉత్సుకత కలిగిన 200 మంది అభ్యాసీల గ్రూప్ ఏర్పడింది.

## V-కనెక్ట్, కేదబర్మ, గుజరాత్ (6A)



అహ్మదాబాద్ విలేజ్ కనెక్ట్ టీం, గుజరాత్ జోన్ 6A మరియు ఎ-కనెక్ట్ ఊఖి జట్టు సహాయంతో కేదబర్మలో ఒక బృహత్ కార్యక్రమాన్ని ప్రణాళిక చేసి, అమలు పరిచారు.
సెప్టెంబర్ 16న అహ్మదాబాద్ నుండి వాలంటీర్లు మరియు NLDRF (సబ్రకాంత జిల్లాలో గిరిజన ప్రాంత ప్రజలకై పనిచేసే ఔఉs సంస్థ) జట్టుతో కలిసి కేదబర్మ అనే చిన్న పట్టణాన్ని సందర్శించారు. వారు ఆ ప్రాంతంలోని ఆరు పెద్ద విద్యా సంస్థల్ని సందర్శించి, ప్రపంచ శాంతి దినం రోజున నిర్వహించబోయే కార్యక్రమ వివరాలు అందించారు. ఇద్దరు ప్రిసెప్టర్లు, ఉపన్యసించేందుకు ఒక వాలంటీర్ సోదరి మరియు ఔఒఆఖీఈ ఇద్దరు సభ్యులు ఈ సంస్థలలో కార్యక్రమాలు నిర్వహించారు.

సెప్టెంబర్ 21న జరిగిన సెషన్‌లో దాదాపు 1,400 మంది విశ్రాంత ప్రక్రియ మరియు ధ్యాన పద్ధతికి పరిచయం చెయ్యబడ్డారు. సెప్టెంబర్ 22న 500 మంది ధ్యానం ప్రారంభించారు. ప్రారంభ సిట్టింగులు ఇవ్వడానికి నలుగురు ప్రిసెప్టర్ల బృందం అక్కడ బస చేశారు.



కోల్ కత్తా



వల్సాడ్

## C–కనెక్ట్ శిక్షణా కార్యక్రమం, కోల్ కత్తా

అతి స్వల్ప వ్యవధితో తెలియ పరచినప్పటికి పశ్చిమ బెంగాల్, చుట్టు ప్రక్కల రాష్ట్రాల నుండి 120 మందికి పైగా సభ్యులు కోల్ కత్తా లోని బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో ఆగష్టు 22 న నిర్వహించబడిన C–కనెక్ట్ శిక్షణా కార్యక్రమానికి హాజరైనారు. ఇది పూర్ణ హృదయత్వ ఉపక్రమం పై జరిగిన ప్రారంభ కార్యక్రమం. ఇది గాక లక్ష్యం, ఆశయాలు అనే అంశాలు కూడా ఇందులో చేర్చబడ్డాయి. దీనికి సంబందించిన మాస్టర్ గారి రెండు ఉపన్యాసాల వీడియోలూ ప్రదర్శించారు. మధ్యాహ్న భోజనం తర్వాత అ– కనెక్ట్ ఉపక్రమం పై ప్రధానంగా దృష్టిసారించబడింది. కంపెనీలను ఏవిధంగా కలవాలి, ఈ కార్యక్రమాలు ఏవిధంగా నిర్వహించాలి వీటిని నిర్వహించటంలో గల ఇబ్బందులను ఎలా అధిగమించాలి అనే అంశాలను సంధానకర్తలు చక్కగా వివరించారు. దీనికి అనుగుణంగా ప్రశ్నలు, జవాబులతో కూడిన మరొక అనుభవ పూర్వక సెషన్ జరిగింది. ఇది మంచి పరిజ్ఞానాన్ని ఇవ్వగలిగింది. ఇందులో పాల్గొన్న సభ్యులకు, వారు ఇలాంటి కార్యక్రమాలు వివిధ కంపెనీలలో నిర్వహించినప్పుడు ఏమి ఆశించాలి అనే దానికి ఇది ఒక చక్కటి ఉదాహరణ.

## అలహాబాద్, ఉత్తర ప్రదేశ్

అలహాబాద్ ఆశ్రమం లో సెప్టెంబర్ 19, 20 తేదీలలో "పూర్ణ హృదయత్వ" శిక్షణకు, 'శిక్షకులకు శిక్షణ' అనే కార్యక్రమం నిర్వహించ బడింది. భారతదేశం అంతటి నుండి వచ్చిన దాదాపు 226 మంది అభ్యాసీలు దీనికి హాజరైనారు. వారంతా, వారి వారి కేంద్రాలకు ఈ సందేశాలను వ్యాపింప చేయడానికి ఎంతో విశ్వాసంతో తిరిగి వెళ్ళారు. 19 వ తేదీన, 'పూర్ణ హృదయత్వ' అనుకరణ పరిచయ కార్యక్రమం (Mock session) ప్రారంభమైంది. ఈ అనుకరణ కార్యక్రమం లో ప్రశ్నలు, జవాబుల సెషన్ కూడా నిర్వహించబడింది. మధ్యాహ్న భోజనానంతరం జరిగిన సెషన్ లో సందేహాల నివృత్తి కార్యక్రమంతో ఇది ముగిసింది.

20వ తేదీన ఈ కార్యక్రమం సత్సంగ్ తో ప్రారంభమై, ఆ తర్వాత C–కనెక్ట్, V– కనెక్ట్ మరియు G– కనెక్ట్ లపై అనుసంధానకర్తలచే పరిచయం చేయడం జరిగింది. ఇది అభ్యాసులకు మంచి విషయ పరిజ్ఞానాన్ని, ఎంతో సమాచారాన్ని అందించింది. ఈ శిక్షణా కార్యక్రమం మధ్యాహ్నం 2 గం. లకు ముగిసింది.

## వల్సాడ్, గుజరాత్

ప్రస్తుత అవసరాల దృక్పథంగా, 'పూర్ణ హృదయత్వ', విషయ చైతన్యాన్ని జాగృత పరిచే శిక్షణా కార్యక్రమాన్ని వల్సాడ్ కేంద్రంలో నిర్వహించారు. సూరత్, వల్సాడ్ ఇంకా చుట్టుప్రక్కల అనుబంధ కేంద్రాలనుండి దాదాపు 150 మంది అభ్యాసీలు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరైనారు. జోనల్– ఇన్ – ఛార్జ్ సోదరులు డా. సురేంద్రఆగర్వాల్ గారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సులభంగా ఉండి, ఎంతో అనుసరణీయమైన ఈ పద్ధతిని క్రొత్త వారికి ఏవిధంగా అందించాలి అనే విషయాన్ని ఈ కార్యక్రమం ఎంతగానో జాగృత పరచింది. ఆ తర్వాతి సెషన్ లోని ప్రశ్నలు, జవాబుల అంశం, సందేహాల నివృత్తికి ఎంతో దోహదపడింది. ఈ సహజమార్గ ఉద్యమంలో ప్రతి అభ్యాసి, మాస్టర్ గారి సందేశాన్ని వీలైనంత ఎక్కువమందికి చేరవేయాలన్న స్ఫూర్తినివ్వడంలో ఈ కార్యక్రమం చాలా దోహదపడింది.

### క్రొత్త నియామకాలు

**కేంద్రం/ జోన్ కో ఆర్డినేటర్**

**చెన్నై మెట్రో జోన్ ( జోన్–2 )**

సో.గ. ప్రకాష్.(సి.సి &జెడ్.సి)

**బీహార్ & ఝార్ఖాండ్ ( జోన్– 17 )**

సో. అఖిలేష్ కుమార్ ఝా

**కేంద్ర కో ఆర్డినేటర్లు**

**రుద్రాపూర్ కేంద్రం, ఉత్తరాఖండ్**

సోదరి మంజీత్ కౌర్.

**నైనిటాల్ కేంద్రం, ఉత్తరాఖండ్.**

సోదరి. గీతా శరీన్

**ఒరేయ్ కేంద్రం, ఉత్తర ప్రదేశ్**

సో. డా( మేజర్ ) రన్బీర్ సింగ్

**ఆశ్రమ మేనేజర్లు**

**గ్యాంగ్ టాక్ ఆశ్రమం**

సో. ఓం ప్రకాష్ గులియా

**లక్నో ఆశ్రమం**

సో. అనిల్ కుమార్ సక్సేనా

ఉడిపి ఆశ్రమం

సో. ఖీ. శ్రీధర్

శ్రీ రామచంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# వ్యక్తిగత శాంతి ప్రపంచ శాంతికి దోహదపడుతుంది

ఐక్యరాజ్యసమితి ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 20, 2015 న పూర్ణ హృదయత్వ కార్యక్రమాలు భారత దేశం లోని వివిధ కేంద్రాలు, ఆశ్రమాలలో నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి అన్ని జీవన రంగాలకు చెందిన ప్రజలు హాజరైయ్యారు. ఆహ్వానపత్రికలు, ప్రకటన పత్రికలు, ప్రాంతీయ భాషా వార్తా పత్రికల ద్వారా, వ్యక్తిగతంగా కలుసుకోవడం ద్వారా, ఈ ప్రత్యేక కార్యక్రమాలపై ప్రజలలో జాగృతిని కలిగించడం జరిగింది.

ఈ విషయానికి సంబంధించి భారత దేశం లోని దాదాపు అన్నికేంద్రాలు ఒకే రకమైన పద్ధతిని అనుసరించాయి. ఈ కార్యక్రమం "వ్యక్తిగత శాంతి ప్రపంచ శాంతికి దోహద పడుతుంది" అనే అంశంతో మొదలై, పూర్ణ హృదయత్వంతో కొనసాగింది. అభిలాషులకు క్లుప్తంగా ఈ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరించిన అనంతరం పది నిముషాలు మార్గదర్శకంలేని ధ్యానం నిర్వహించారు. ఆ తర్వాత అభిలాషులను వారి వారి అనుభవాలను వ్రాసుకొమ్మని ప్రోత్సహించారు. "హృదయత్వం" పై తయారు చేసిన ఒక వీడియో కూడా ప్రదర్శించారు. ఆ తర్వాత మార్గదర్శక ప్రశాంతస్థితి, మార్గ దర్శక ధ్యానం అరగంట సేపు నిర్వహించారు. తర్వాత అభిలాషులను వారి వారి అనుభవాలను పంచుకోవలసినదిగా కోరారు, దాదాపు అందరూ వారి అభిప్రాయాలను సానుకూలంగానే వ్యక్తపరిచారు. కొందరు, తాము పొందిన చాలా విశిష్ట మైన కొన్ని అనుభవాలను అందరితో పంచుకొన్నారు. కొందరు ధ్యానం పై ఆసక్తి కనపరచగా వారికి సహకరించడం జరిగింది. హాజరైన సభ్యులను, ' పూర్ణ హృదయత్వం – విశ్రాంత స్థితి' గురించి వారి కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పరిచయం చేయవలసినదిగా కోరడమైనది. దీనికి చాలా పాఠశాలల నుంచి మంచి స్పందన లభించింది. వారు విశ్రాంత స్థితి (రిలాక్సేషన్) పద్ధతిని పాఠశాల దినచర్యలో భాగంగా చేసుకోవడానికి అంగీకారం తెలిపారు. మార్గదర్శక ధ్యానానికి, వివిధ కళాశాలల నుండి బ్రహ్మాండమైన స్పందన లభించింది. ఇలా మొదలైన ఈ అద్వితీయ ఉద్యమం ప్రస్తుతం కారుచిచ్చులా అంతటా వ్యాపిస్తూ ఉంది.


అజ్మీర్


ఆల్వార్


ఆర్ని


బీహార్


చంద్రపూర్


డిగ్బోయి


జమ్ము


గోండియా


సింగర్వ


రాణిఖేత్


ఉజ్జయిని


కంప్లికొట్టల్


కాన్పూర్


ఖరగ్‌పూర్


కోళికోడ్


లోంగ్వాల్


విజయవాడ


జైపూర్

శ్రీ రామచంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

## పూర్ణహృదయత్వ ఉపక్రమాలు

పూర్ణహృదయత్వ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా మంచి ఊపును అందుకున్నాయి. ఈ కార్యక్రమాలను కార్పోరేట్ అనుసంధానము (C-Connect), విద్యాపీఠ అనుసంధానము (U-Connect), ప్రభుత్వ అనుసంధానము (G-Connect), పల్లె అనుసంధానము (V-Connect), ఎరుకతో కూడుకున్న జీవనం మరియు పూర్ణహృదయత్వాలుగా విభజించి నిర్వహింపబడుచున్నాయి. దీని వలన ప్రతి విభాగము మీద దృష్టి పెట్టగలగడం జరుగుతుంది. ఈ పద్ధతి అందరియొక్క నిర్ధిష్టమైన అవసరాలను నెరవేర్చడంలో దోహద పడుతుంది. దేశ నలుమూలల నుండి వచ్చిన సమాచారము మేరకు అభిలషించేవారు ఈ కార్యక్రమాన్ని శ్రద్ధతో స్వాగతించి, అంగీకరించారు. ఈ కార్యక్రమాల వలన పెద్దసంఖ్యలో ప్రజలు ధ్యాన సాధన చేయడం ప్రారంభించారు.


మొరాదాబాద్


ఒంగోల్


వడోదరా


జోత్పూర్


షోరాపూర్


గుల్బర్గా


పైథాన్


కున్నూర్


పుల్గావ్


తిరుచ్చి

To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2015 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.